నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం09
మే 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


# రాష్ట్రంలో రానున్నది.. కూటమి ప్రభుత్వమే

### ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** బలమైన శక్తిగా నిర్మితమైన కూటమి రాబోవు ఎన్నికల్లో విజయ దుందిబి మ్రోగించి ప్రతిష్టమైన ప్రభుత్వాన్ని నిర్మించబోతోంది అని నెల్లూరు జిల్లా టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జరిగిన ముమ్మర ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. వేమిరెడ్డికి మండల టిడిపి శ్రేణులు, నాయకులు మేళ తాళాలతో, బాణాసంచాతో, పూల వర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. విజయ రథం పై నుండి ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వానిది కాగితాల్లో మాత్రమే కనిపించే కంటికి కనపడ నే అభివృద్ధి అని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు జగన్ పాలనతో విసుకు చెంది ఉన్నారని ఓటుతో ప్రభుత్వాన్ని మార్చి గట్టిగా బుద్ధి చెప్పేందుకు మేమంతా సిద్ధం అంటూ ఎదురు చూస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మేకపాటి సోదరుల పదేళ్ల పాలన అది శూన్యమే అన్నారు. తాను ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిచోట యువత పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించడం చూస్తుంటే అందరూ మార్పు కోరుతున్నారు అని అర్థమవుతోంది అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సమాంతరంగా పురోగతి అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వమే రావాలని మరో ప్రత్యామ్నయం లేదని ఆయన అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా తనకు, శాసనసభ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వ్యక్తిగత అభివృద్ధి కోసం తాను, ఆనం ఆసక్తి కనపరచడం లేదని ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కోరుతున్నామని వేమిరెడ్డి అన్నారు.

## మే 13న పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కండి

- పొరపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి
- పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
- ఎన్నికల సంఘం నిబంధనలు తప్పకుండా అమలుచేయాలి
- నూరుశాతం పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలి
- బాధ్యతగా, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ సూచించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి మే 13న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలన్నారు. స్వేచ్ఛగా,శాంతి యుతంగా పోలింగ్ జరిగే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 13వ తేదీ రాత్రి తిరుగు ప్రయాణానికి బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపిక చేసిన రూట్‌మ్యాప్ ప్రకారమే బస్సులను నడిపించాలన్నారు. జీపీఎస్ ఉన్న వాహనాల్లోనే ఈవీఎంలు తరలించాలన్నారు.వాహనాలకు ఇబ్బందులు లేకుండా రిజర్వులో మరికొన్ని వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే పోలింగ్ రోజున 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆటోలు ఏర్పాటుచేసి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత బయటి ప్రాంతాల నుండి వచ్చినవారు ఎవ్వరూ జిల్లాలో ఉండకూడదని, అన్ని లాడ్జిల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. 144 సెక్షన్ అమలులో వుంటుందని, జనాలు గుమికూడదని, పోలింగ్ రోజు ఓటరు అసిస్టెంట్ బూత్‌ల వద్ద ఇద్దరు కంటే ఎక్కువమంది ఉండకూడదన్నారు. మీడియా అథంటికేషన్స్ లెటర్స్ ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఒకేసారి ఎక్కువమందిని కాకుండా పరిమితి మేరకు పంపాలన్నారు. ఓటింగ్ కంపార్టుమెంటు దగ్గర వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ తీయకూడదన్నారు. ఎన్నికల నిబంధనల అతిక్రమణపై ఏవైనా ఫిర్యాదులొస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, విచారణ జరిపిన తరువాత సమాచారశాఖ ద్వారా పూర్తిస్థాయి ప్రకటన ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి ఏమైనా కేసులు నమోదై ఉంటే ఆ సమాచారాన్ని పత్రికల ద్వారా ప్రచురించాలని, ఇంకా ప్రచురించని అభ్యర్థులకు నోటీసులు అందించాలని ఆర్వోలను ఆదేశించారు. అభ్యర్థులందరూ ఎన్నికల సంబంధించిన అన్ని రిపోర్టులు ఆలస్యం లేకుండా త్వరితగతిన అందించాలన్నారు. అలాగే ఎలక్షన్ డేటాను చాలా జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫి ఆధారాలను సేకరించి జాగ్రత్త చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టెంట్లు, మంచినీరు సౌకర్యాలు సమకూర్చాలన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇబ్బందులు లేకుండా వీల్‌చైర్స్ ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు యూత్, రెండు వృద్ధుల, రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబు చేసి ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లను చైతన్యపరిచేలా ఓటరుచైతన్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. పోలింగ్‌రోజుకు ముందు, తర్వాత చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా చేపట్టాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టరు దిశానిర్దేశం చేశారు.ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహా, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సాల్మన్ రాజు, చందర్, పద్మావతి, కన్నమనాయుడు, రాజశేఖర్, సదారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించండి- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో కీలకమైన పోలింగ్ ప్రక్రియను అధికారులంతా సమర్ధవంతంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ - 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్,ఐ.ఏ.యస్., సూచించారు. కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ విభాగంలో "డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్స్" బృందాలైన నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సూపరింటెండెంట్ లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తవడానికి కేవలం కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ప్రతిఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను పంపిణీ చేసే బృందాలు, ఈవీఎంలు స్వీకరించే బృందాలు సంసిద్ధంగా ఉండి, ఉదయం నుంచి వుండి ప్రక్రియను ప్రారంభించాలని ఆర్.ఓ. సూచించారు. ఈవీఎంల నెంబర్లు, ఇతర పత్రాలన్నింటినీ సరిచూసుకుని పంపిణీ చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించే బృందాలు తమ విధివిధానాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సంబంధిత పత్రాలలో ఏవైనా లోపాలు గమనిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్.ఓ సూచించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఈవీఎంలను విడివిడిగా చేర్చాలని, రూటు మ్యాప్ ను ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకుని ప్రక్రియను పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రము వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

## ఉదయగిరి కోటపై జెండా ఎగురవేసి... జగనన్నకు కానుకగా ఇస్తాం

### -వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి.



**జలదంకి( మేజర్ న్యూస్)**ఉదయగిరి కోటపై వైసీపీ జెండా ఎగురవేసి జగనన్నకు కానుకగా ఇస్తామని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అన్నవరం, గోపన్నపాలెం, సోమవరప్పాడు, కొత్తపాలెం, బ్రాహ్మణక్రాక పంచాయతీలలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి అన్నవరం గ్రామా నికి చేరుకొని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైసిపి కన్వీనర్ వాళ్ళవల్లి మాలకొండ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపన్న పాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి, గండు కృష్ణారెడ్డి లు మేకపాటికి గజమాలతో ఘనస్వాగతం పలికి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేక పాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కనీవిని ఎరుగని స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం అందించిన ముఖ్యమంత్రి జగన్ తిరిగి అధికారం సాధించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. దీనికి ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ ఆదరణే నిదర్శమన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ప్రతి గడపలోనూ ప్రజలు సీఎం వైఎస్ జగన్ తమను ఎన్నో రకాలుగా ఆదుకున్నారని తెలుపుతున్నారని వెల్లడించారు. గత ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసిన వారు సైతం మాకు ఇళ్ల పట్టాలు వచ్చాయి ఆరోగ్యశ్రీ ద్వారా మేలు జరిగింది ఎన్నో పథకాలు అందుతున్నాయి ఈసారి వైఎస్సార్ సీపీకే ఓటు వేస్తాం అని చెబుతున్నారని పేర్కొన్నారు. కూటమి మూకుమ్మడిగా అడ్డుకున్నా, ఎన్ని కుట్రలు పన్నినా, ఉదయగిరి కోటపై వైఎస్సార్ సీపీ జెండానే ఎగిరేదని, మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నదే గెలుపని స్పష్టం చేశారు. 2014 సంవత్సరంలో చంద్రబాబు కూటమి కట్టి అనేక హామీలిచ్చాడన్నారు. రైతు, పొదుపు రుణాల మాఫీ అన్నాడు. ఇంటికో ఉద్యోగమిస్తానన్నాడు నిరుద్యోగ భృతి హామీ ఇచ్చాడు కానీ ఏవీ నెరవేర్చలేదన్నారు. ఈసారి కూడా బీజేపీ, జనసేనతో కూటమి కట్టి ఇష్టానుసారంగా హామీలిస్తున్నట్లు చెప్పారు. వారిని నమ్మితే నట్టేట ముంచేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలిచిందన్నారు. పెట్టుబడి సాయం చేసిందన్నారు. చేయూత, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వాహనమిత్ర, లా నేస్తం, కాపు నేస్తం, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా సీఎం జగన్ పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయాలని ధైర్యంగా చెబుతున్న జగన్‌మోహన్‌రెడ్డి కావాలో హామీలను నెరవేర్చకుండా ఎగ్గొట్టే చంద్రబాబు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోర్సిపాటి సుధాకర్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, రావి ప్రసాద్ నాయుడు, చేవూరు శ్రీనివాసులు రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, వాకా శ్రీనివాసులు రెడ్డి, నేలపాటి మహేంద్ర, చప్పిడి శ్రీనివాసులు యాదవ్, కుట్టు బోయిన శేఖర్ యాదవ్, డేగ సురేష్ యాదవ్, గుమ్మలంపాటి సుబ్బారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన

## స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి

## జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ వెల్లడి



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ ను ముమ్మరం చేయడంతో పాటు ఓటర్లను అవగాహన పరుస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజబుల్ పోలీసింగ్ ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకే జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ పటిష్టం చేసామన్నారు. రూట్ మార్చ్, గ్రామ ప్రజలతో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, వాహనాల తనిఖీలు, పోలింగ్ కేంద్రాల సందర్శన, ఏర్పాట్లు, పల్లె నిద్ర వంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ రేయింబవళ్ళు ప్రజలతోనే, ప్రజలలోనే ఉంటూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్యం, నగదు, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి ప్రజల సహకారం అందించాలని, ఆయా పరిధిలలో వాహనాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తుమని ఎస్పీ హాఫీజ్ తెలిపారు.

## నెల్లూరు రూరల్ నుండి జనసేన పార్టీలోకి చేరికలు



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** 25వ డివిజన్ జనసేన నాయకులు కుడుముల సురేష్ ఆధ్వర్యంలో దాదాపుగా యువత జనసేన పార్టీలో చేరారు. వారిని జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత విలువలు గల రాజకీయ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని తెలిపేందుకు ఐక్యరాజ్యసమితి ఆహ్వానం నిదర్శనం ప్రజల సమస్యల గురించి సమగ్ర అవగాహన కలిగిన వారు రాష్ట్ర అభివృద్ధి గురించి దేశ ప్రగతి గురించి ఆలోచించగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఫలానా అగ్ర కులానికి బానిసత్వం చేస్తూ ఫలానాకులం లో చేరాలనుకునే స్వార్థపరులు ఒకవైపు అయితే ఫలానా వెనకబడిన తరగతుల కులాన్ని స్వీకరించి వారి అభివృద్ధికి తోడ్పడుతానని పవన్ కళ్యాణ్ ఒకవైపు ఐదు సంవత్సరాల కాలంలో ఓడిపోయిన 50 కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం పంచిన పవన్ కళ్యాణ్ ఒక శక్తి నైపుణ్యం ఘనన చేసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి పరిచేందుకు ఆలోచిస్తున్న పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని అందరూ గౌరవించాలి వ్యతిరేక ఓట్లు చీల నివ్వను అన్న నిర్ణయానికి కట్టుబడి దాన్ని విజయవంతం సాధించబోతున్నారు మంచి ప్రజాదరణ కలిగిన నాయకులను ఉమ్మడి అభ్యర్థులుగా ప్రకటించడం జరిగింది నెల్లూరు రూరల్ పోటీ చేస్తున్న నెల్లూరు శ్రీధర్ రెడ్డి నెల్లూరు సిటీ నుంచి పొంగూరు నారాయణ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎక్కడ కూడా అవినీతి లేని నాయకులను గెలిపించాలి ప్రజలందరూ కూడా ఓటు హక్కు గా మాత్రమే కాకుండా బాధ్యతగా కూడా వ్యవహరించి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకించి ప్రజా ప్రభుత్వం ఏర్పరచాల్సింది గా కోరుకుంటున్నాను..

# జగన్ పాలనలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ఫ్లాప్..

- టీడీపీ శ్రమను వృధా చేసింది వైసీపీయే
- ఎన్నో ప్రాజెక్టులను ఆపేశారు
- నిరుపేదల కోసమే టీడీపీ మేనిఫెస్టో
- పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి నెలకి రూ. 15వేలు
- టీడీపీ రాగానే నెల్లూరులో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు
- నెల్లూరుని నెం.1 మోడల్ సిటీగా చేయాలంటే నారాయణే రావాలి
- మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయండి
- ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డిని ఆశీర్వదించండి
- 7వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర పొంగూరు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ఆంధ్ర రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ఫ్లాప్ అని, ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనను వైసీపీ నాయకులు మరచిపోయారని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర పొంగూరు ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె నెల్లూరు సిటీ 7వ డివిజన్‌లోని నాగేంద్ర నగర్ , సెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా సింధూరకి ప్రజలకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్లోని ప్రతీ ఇంటికెళ్లి... టీడీపీ మేనిఫెస్టో ను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటేసి... నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణలు ఎంతో శ్రమించి మన రాష్ట్రానికి పరిశ్రమలు, ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని ఆపేసి...టీడీపీ శ్రమను అంతా వృధా చేసిందని మండిపడ్డారు. తెలుగు వారు మన ఆంధ్ర రాష్ట్రంలో తప్ప...ప్రపంచంలో అన్నీ రాష్ట్రాల్లో ఎంతో బాగున్నారన్నారు. ఇటీవల నెల్లూరులో పర్యటించిన చంద్రబాబునాయుడు...నెల్లూరు సిటీ, శ్రీసిటీని, తిరుపతిని ఓ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ చేసి...ఇక్కడుండే వారందరికి మంచి ఉద్యోగాలు కల్పించి...వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా నెల్లూరుని హార్డ్ వేర్ హబ్ లాగా చేస్తామన్నారు. అలాగే నెల్లూరులో యువతీ యువకుల కోసం మళ్లీ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను రీ ఓపెన్ చేస్తామని చెప్పారన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఫించనుదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఏవేవో కుంటుసాకులు చెప్పి ఫించన్లను ఎత్తేశారన్నారు. దీని కారణంగా...ఎంతో మంది నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఫించన్లు సక్రమంగా ఇవ్వకపోవడంతో...వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ...ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతూ నరకం అనుభవిస్తున్నారన్నారు. కొంత మందికి డబ్బులు రాకపోవడంతో ప్రాణాలు కూడా పోగొట్టుకున్న పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రధానంగా టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4వేలు పెన్షన్, వికలాంగులకు 6వేల పెన్షన్ ను...ఏప్రిల్ నుంచే అమలులోకి తీసుకువస్తామని చంద్రబాబు వాగ్దానం చేశారన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇంటికే ఫించను వచ్చేలా ప్రణాళికలు రూపొందించారన్నారు. అలాగే పూర్తి అంగవైకల్యమైతే వారికి నెలకి రూ. 15వేలు ఇస్తామని చెప్పారన్నారు. బీసీ, మైనార్టీ, ఎస్టీ, ఎస్టీల వర్గాల వారందరిని 50 ఏళ్లకే ఫించనుకు అర్హులయ్యేలా చూస్తామన్నారు. భారతదేశంలోనే...హైదరాబాద్ ని ఒక మహానగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అదే విధంగా... నెల్లూరుని కూడా భారత దేశంలోనే నెం.1 మోడల్ సిటీగా మార్చేందుకు నారాయణ, వేమిరెడ్డిలు ఉన్నారన్నారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## జగనన్న సంక్షేమ పథకాలు, నాన్నగారి అభివృద్ధి కార్యక్రమాలే వైసీపీకి విజయ సోపానాలు

## - ఆదాల హిమబిందు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎలాంటి అవినీతికి చోటు లేకుండా పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు, కేవలం 9 నెలల సమయంలో రూరల్ ఇన్చార్జిగా నాన్నగారు, వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి రూ.150 కోట్ల నిధులతో పూర్తి చేసిన అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విజయ సోపానాలు అవుతున్నాయని ఆదాల హిమబిందు పేర్కొన్నారు. బుధవారం రూరల్ నియోజకవర్గం లోని 26, 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిగార్లకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరిందని, ప్రతి డివిజన్, గ్రామాలలో నాన్నగారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళ ఎదుటే కనబడుతున్నాయని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదాల హిమబిందు తెలియజేశారు. గడిచిన 40 రోజులకు పైబడి తాను నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాననఇన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 26, 27వ డివిజన్ల ఇన్చార్జిలు షేక్ బాబు, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, యువ నాయకులు కొండ్రెడ్డి భరత్ కుమార్, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ -1అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు ముంగమూరు భార్గవి రెడ్డి, 26, 27వ డివిజన్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన కృష్ణ చైతన్య పీజీ కళాశాల కెమిస్ట్రీ విద్యార్థులు.



**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:** నెల్లూరు కృష్ణ చైతన్య పీజీ కళాశాలలో పీజీ కెమిస్ట్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. విద్యార్థులు ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకుల సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో కృష్ణ చైతన్య పిజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థాయిలో నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. పిజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫలితాలలో కె. జ్ఞాన దీపిక 90 శాతం మార్కులు సాదించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా , అలాగే వి. శ్రావణి 87 శాతం మార్కులతో యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి గల కారణం తమ కళాశాలలో నిర్వహిస్తున్న, క్లాస్ రూమ్ సెమినార్స్, అకాడమిక్ షెడ్యూల్, గెస్ట్ లెక్చరర్స్ టీచింగ్ దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జ్యోతి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

### ఇందుకూరుపేట మండలంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవబోతోంది.



**(మేజర్ న్యూస్) ఇందుకూరుపేట మండలం** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలోని ఎస్టి కాలనీలో స్థానిక గంగపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత జరిగే అభివృద్ధి,మరియు పథకాల గురించి పేరుపేరునా వివరించారు. ముఖ్యంగా దళితులకు వైసిపి ప్రభుత్వంలో జరిగిన అన్యాయాల గురించి వివరించి, రేపు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయవలసిందిగా కోరారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి అక్కడ గిరిజనులకు క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేవూరు శ్రీనివాసులు రెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, ఇందుకూరుపేట మండలంలోని బిజెపి నాయకులు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, దళిత నాయకురాలు చింతల విజయ, కుంచాల వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### బుచ్చిలో నేహారెడ్డి ఇంటింటి ప్రచారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్'–:** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ మూడు నాలుగు వార్డులలో బుధవారం నెల్లూరు వైఎస్సార్ సీపీ ఎంపీఅభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తల్లి సునంద రెడ్డి, స్థానిక వైఎస్సార్సీపీ నేతలు,పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్సీపీఎంపీ, ఎమ్మెల్యేఅభ్యర్థులువిజయసాయిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అందులో పొందుపరిచిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. అలాగే ఈ నెల 13 న జరగనున్న పోలింగ్ లో ఈవీఎం బ్యాలెట్ లో ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి క్రమ సంఖ్య 4, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ రెడ్డి క్రమ సంఖ్య 3పై ప్రజలకు అవగాహన కల్పించి నమూనా పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాల పాలనలో జగనన్న ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించారని, రానున్న ఐదేళ్లలో మరింత సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజలు వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మోర్ల మురళి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీసం క్షేమపథకాలు అందుతున్నాయని అన్నారు.కార్యక్రమంలో మోర్ల మురళి, మధుసూదన్ రెడ్డి, చీర్ల ప్రసాద్ యాదవ్, చలపతి, విల్సన్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలుమానుపురం సమస్యలు అన్నీ తీరుస్తా













### -వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్ )** గత 42 సంవత్సరాలనుండి ప్రధాన సమస్యలు అయినా స్మశానం, దళితులకు ఇల్లు ల నిర్మాణాన్ని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే వెంటనే పరిష్కరిస్తానని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుధవారం మండలం లోని సాలూమాను పురం గ్రామం లో ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో ప్రశాంతి రెడ్డి కి గ్రామం లోని ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ అడుగడుగునా మేము ఉన్నాము మీకు, మా ఓట్లు అన్నీ తమకే అంటూ గ్రామం లోని ప్రజలు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సాలుమానుపురం గ్రామానికి గత 42సంవత్సరాలనుండి స్మశానం లేక రోడ్డు మార్జిన్ లో దహన సంస్కారాలు చేసుకోవడం చాలా బాధగా ఉందన్నారు.అలాగే 42సంవత్సరాలనుండి దళితులకు ఇల్లులు లేక కాలువ గట్టు పైన నివసించడం చాలా దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే స్మశానం, దళితులకు ఇల్లు ల నిర్మాణం సమస్యలను వెంటనే శాశ్వితం గా పరిస్కారం చూపుతామన్నారు. అగ్రిమెంట్ ల పై భూములు సాగు చేస్తున్నట్లు సమస్య ను అధికారులు ద్రుష్టి కి తీసుకెళ్లి రైతులందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించే భాద్యత తమదే అని హామీ ఇచ్చారు. అలాగే రైతులు కోసం తమ పొలాలను, ఇల్లులను సైతం త్యాగం ఇక్కడికి వచ్చి సమస్య లతో కొట్టుమిట్టాడుతున్న విషయం ఇప్పుడే తెలిసిందన్నారు. సోమశిల ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగం చేసిన మీకు మునక ప్రాంతం కి సంభందించిన జీ. ఓ. ప్రకారం మీకు రావాల్సిన అన్నీ సదుపాయాలు విషయం గురించి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్రుష్టి కి తీసుకెళ్ళి సమస్య ను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామం లో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.మేని పేస్టో ని ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే మహిళ లకు ఉచితంగా బస్సు లలో ప్రయాణం చేసే వసతి కల్పించిందన్నారు.జూన్ నెల నుంచి 4000రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే వికలాంగులకు 3000రూపాయలు నుంచి 6000రూపాయలు వరకు పెన్షన్ పెంచుతున్నట్లు తెలియజేసారు. వాలంటీర్ వ్యవస్థ ను అధికారం లోకి రాగానే కొనసాగిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే గ్రామాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చేస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న వేమిరెడ్డి దంపతులు అయినా మమ్మల్ని ఆశీర్వదించి మీకు ఉన్న రెండు ఓట్లను సైకిల్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతి రెడ్డికి ప్రజలు నీరాజనాలు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** రాష్ట్రంలో వైకాపాలనకు చమర గీతం పాడండి. తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టిడిపి బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని సాల్మన్ పురం, వడ్డీ పాలెం, నగర పంచాయతీ పరిధిలోని 10,14,15,16,17 వార్డులలో ఎన్నికల ప్రచారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దారి పొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు . ఎన్నికల ప్రచారంలో దారి పొడవున పూల వర్షం బాణాసంచా కాల్చుతూ ప్రజలు టిడిపి నాయకులు భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మీరందరూ ఆలోచించి సైకిల్ గుర్తుపై మా ఇద్దరికీ ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అది ప్రజల ప్రభుత్వమని చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ పాలన అందజేయగలిగిన సమర్థవంతమైన నాయకులు చంద్రబాబు నాయుడు గారిని ఆమె తెలిపారు. ఇప్పటికే చాలా పథకాలు ఇచ్చారని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో చాలా పథకాలు ఇచ్చి మహిళలకు పెద్ద పేట వేసారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా ప్రస్తుత ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డకు 1500 రూపాయలు తల్లికి వందనం పేరుతో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమంది బిడ్డలకి చదువుకునే దానికి 15 వేల రూపాయలు ఇవ్వబోతున్నామని తెలిపారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నామని మహిళల కోసం చంద్రబాబు నాయుడు ఇస్తున్న కానుకలు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే జూన్ నెల నుంచి 4000



రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు వికలాంగులకు పెన్షన్ 3000 నుంచి 6 వేల వరకు పెంచుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు మంచి పనులు అడ్డుకోరని వాలంటరీ వ్యవస్థ తిరిగి కొనసాగిస్తారని ఈ ప్రభుత్వం 5000 ఇస్తే తెలుగుదేశం ప్రభుత్వం 10000 వేతనం ఇచ్చి ఇంకా మెరుగైన సేవలు అందరికీ వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించబోతున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూ హక్కు చట్టం రద్దు చేస్తామన్నారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఉచిత హజీ యాత్ర రంజాన్ తోఫా క్రిస్మస్ కానుక సంక్రాంతి కానుక ఇవ్వబోతున్నామని ఇలాంటి పథకాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, సురా శ్రీనివాసులు రెడ్డి, పుట్ట ధనలక్ష్మి, సుమలత, అందే ప్రత్యక్ష, తాళ్ల వైష్ణవి, తాళ్ల స్వామి, బాల కుమార్, కొత్తపల్లి బాలకృష్ణ, వల్లూరు రాఘవరెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, మనోహర్, కొండారెడ్డి, ఎంవి శేషయ్య, భత్తల హరికృష్ణ, దుగ్గిశెట్టి హరినాథ్, రజిని, రాజేష్, తమ్మి రెడ్డి మల్లికార్జున, ద్వారకనాథ్ రెడ్డి, కత్తి మహేష్, వొడా పెంచలయ్య, జొన్నవాడ ప్రసాద్, ఉప్పల మహేంద్ర, తాతా గోపి, సుధాకర్ రెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, కాలేశా, కోవూరు మురళి, తిరువాయి నందకుమార్ తిరువాయి పాటిప్రసాద్ ,దితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పట్టుసాధిస్తున్న "ఆనం"

## ఆత్మకూరు నియోజకవర్గం

### -ఆగని వలసలజోరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలు సమీపించేకొద్దీ బాగా పట్టు సాధిస్తున్నారు. చాపక్రిందనీరులా ఆయన పలువురిని ఆకట్టుకుంటూ పార్టీలో చేర్చుకుంటున్నారు. పోలింగ్ మరో నాలుగురోజుల్లో ఉండగా ఇంకా తెలుగుదేశంలోకి వలసలజోరు కొనసాగుతూనే ఉంది. ఆయన ఆత్మకూరు బరిలో అడుగుపెట్టిన క్షణంనుండే ఇతర పార్టీలవారిని, గతంలో తనకు అనుచరులుగా ఉన్నవారిని కలుస్తూ అనేకమందిని రాబట్టుకున్నారు. ఇప్పటికే చూస్తుంటే చేజర్ల మండలంలో మాజీ మండలాధ్యక్షుడు అన్నలూరు శ్రీనివాసులునాయుడును పార్టీలో చేరేలా ఒప్పించి పార్టీకండేవావేసి అక్కున చేర్చుకున్నారు. అదే మండలంలో తనకు గతంలో అనుచరులుగా ఉన్న మోదేపల్లి నవకృష్ణచౌదరి, పెంచలనాయుడులు ఆనంను అనుసరిస్తున్నారు. ఇంకా కొందరు ముఖ్యులు కూడా ఆ మండలంలో టిడిపిలో చేరారు. సంగం మండలంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి టిడిపిలో చేరడంతోపాటు కర్నాటి రవీంద్రారెడ్డి, కోటుకరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మెంబర్ గంగపట్నం శేఖరయ్య,ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలను కూడా పార్టీలో చేరారు. మర్రిపాడు మండలంలో గతంలో అనుచరులుగా ఉన్న భీమవరం సొసైటి మాజీ అధ్యక్షుడు యర్రమల్ల చిన్నారెడ్డి ఆనంను అనుసరిస్తుండగా పొంగూరుకండ్రిక సర్పంచ్, ఆగ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పలువురు వచ్చి ఆనంను కలిసి తెలుగుదేశం తీర్థం స్వీకరించగా ముందుగానే మాజీ ఎంపిపి పుట్టం బ్రహ్మానందరెడ్డి పార్టీలో చేరి ఉన్నారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, అనేక కుటుంబాల వారు టిడిపిలో చేరగా .కంపసముద్రంలో మల్లు శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరారు. ఇదే మండలానికి చెందిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి టిడిపిపక్షాన నిలిచిన విషయం విధితమే. ఏఎస్‌పేట మండలంలో నెల్లూరు మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శికాటంరెడ్డి నారశింహారెడ్డి, ఆయన సోదరుడు కాటంరెడ్డి నారశింహారెడ్డి, ఏఎస్‌పేట సర్పంచ్ భర్త జిలానిబాషా, ఎంపిటిసి మెంబర్, అనేకకుటుంబాల ముస్లింలు, కావలియడవల్లి నాయకుడు ఏలూరు మాల్యాద్రినాయుడు, తెలుగుదేశంలో చేరారు. మాజీ రీకో డైరెక్టర్ నంది వివేకానందరెడ్డి ఆనం బాటపట్టారు. అనంతసాగరం మండలంలో ఇప్పటివరకు చూస్తే మెటుకూరు కృష్ణారెడ్డి, ఆనం మురళీరెడ్డి,పలువురు సోమశిల నాయకులు ఆనం బాటలోకి రాగా మాజీ జిల్లా కేంద్రసహకారబ్యాంకు చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి టిడిపిలో చేరగా ఇంకా కొందరు కూడా రానున్నారని ప్రచారం సాగుతోంది. ఆత్మకూరు పట్టణంలో వైసిపి కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఐదారునెలలనుండే అధికారపార్టీపై తిరుగుబాటుబావుటా ఎగురవేసి అనం బాటను అనుసరిస్తున్నారు. గతంలో ఆయనకు అనుచరులుగా ఉండి వైసిపిలో కొనసాగిన చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, తోట సుబ్బారావు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు ఆనం వద్దకు చేరుకోగా జిల్లా ఆర్యవైశ్యసంఘ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్యవైశ్యసంఘ నాయకులు ఆనంను కలిసి టిడిపిలో చేరారు. ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, ఆత్మకూరులో సీనియర్ నాయకుడు చల్లారవికుమార్‌రెడ్డి, ఆయన అనుచర కౌన్సిలర్ గంధళ్ళవేణు కూడా టిడిపిలో చేరారు. రామస్వామిపల్లి, రావులకొల్లు మాజీ సర్పంచ్‌లు యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు తదితరులు కూడా టిడిపిలో చేరారు. తాజాగా ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడుకు చెందిన వైసిపి నాయకులు వనిపెంటఅబ్బిరెడ్డి, ఓం.సిద్ధారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చెంచురెడ్డి, నాగిరెడ్డి,యంద్రారెడ్డి,మరో 20కుటుంబాలవారు టిడిపిలో ఆనం సమక్షంలో చేరారు. ఆత్మకూరు మండలం పమిడిపాడుకు చెందిన మాజీ సర్పంచ్ మాదాల తిరుపతినాయుడు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు,మరో 30కుటుంబాలవారు టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యేలు కొమ్మిలక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కిమ్స్‌హాస్పిటల్ డైరెక్టర్, టిడిపినేత తాళ్ళూరు గిరినాయుడు, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు అనుచరులు ఆనం విజయం కోసం ముమ్మరంగా తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడేకొద్దీ ఆనం రామనారాయణరెడ్డి మరింత ఆదరణ పొందుతుండడం గమనార్హం.

## నువ్వురుపాడులో హెూరెత్తిన ఆనంకైవల్యారెడ్డి ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నువ్వురుపాడులో బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నువ్వురుపాడు, అశ్వనీపురం, పాతజంగాలపల్లి, ఎస్సీకాలనీ, అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించి ప్రచారం సాగించారు. ఈకార్యక్రమంలో అధికంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొనడంతో ఆమె ప్రచారం హెూరెత్తింది. ఆమె ఇంటింటికెళ్ళి కలిసి కరపత్రాలు అందజేసి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆమె మహిళలతో నిర్వహించిన ఈప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, ఆత్మకూరు అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి, సేవాప్రదాత, అత్యంత సౌమ్యుడు తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్‌గుర్తుకు ఓట్లేసి విజయం చేకూర్చి గతంలోలాగా అభివృద్ధి,సేవలందించే అవకాశం కల్పించాలని కైవల్యారెడ్డి ఓటర్లను కోరారు. గత పదేళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మళ్ళీ అభివృద్ధి సాధించాలంటే నాన్నను అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని కైవల్యారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండ్రెడ్డి రమణారెడ్డి, ఖాజావలి, వడ్లమూడి వజ్రమ్మ, పెళ్ళూరు సునీత, కోటేశ్వరి, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్):** సంగం మండలం దువ్వూరు గ్రామంలో టీడీపీ నాయకులు ఆనం రంగ మయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.టీడిపి ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీని గెలిపించుకోవడం సమాజంలో ఎంతో అవసరం అని ప్రజలు చెబుతున్నారని అన్నారు.గ్రామాల్లోని ఎస్సీ కాలనీ లలో వైసిపి ప్రభుత్వం కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు. ఆనం రామనారాయణ రెడ్డి గతం లో మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కనపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మారెళ్ళ శ్రీనివాసులు, నీయోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంజుల నాయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్ ,హజరత్ రెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆనం మరో ప్యాకేజి స్టార్.. ఊసరవెల్లి తత్వం సంక్షేమానికే ప్రజలు పెద్దపీట



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** వెంకటగిరిలో ప్యాకేజీ పొంది, ఆత్మకూరు అభివృదే నా లక్ష్యం అంటూ బూటకపు మాటలు ఆనంకే చెల్లునని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని మంచాల పల్లి, కమ్మవారిపల్లి, పీకే పాడు, సోమశిల గ్రామాల్లో బుధవారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు ప్రజలు మేకపాటికి అడుగడుగునా గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఆనం నియోజకవర్గం లో తనలాగే ప్యాకేజీ రాజకీయాలను నడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. వెంకటగిరిలో పోటీ చేస్తానని చెప్పి ప్యాకేజీ పొంది, ఆత్మకూరు అభివృద్ధికై తాను వచ్చానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. నియోజకవర్గంలో తాను, రాష్ట్రంలో చంద్రబాబు గెలిచి ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ఉత్తర కుమార ప్రగల్ బాలు పలకడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, పారిశ్రామికవేత్త ఊరు బిండి ప్రభాకర్ రెడ్డి, సోమశిల ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ బాషా, ఎద్దల శ్రీనివాసులు రెడ్డి,బత్రెడ్డి పోలిరెడ్డి, నాగుల గుంట పెంచల రెడ్డి, గుండు బోయిన ఈశ్వరయ్య, గుండు బోయిన వెంకటరమణ, ముక్కు పెద్ద మస్తాన్ గౌడ్, షేక్ కాలేశా, సిద్ధన పెంచల్ రెడ్డి, ఈశ్వరయ్య, గుండు బోయిన అర్జున, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సంక్షేమపధకాలే వైసిపి విజయానికి శ్రీరామరక్షగా విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి శాసనసభ్యులు, నేటి వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపధకాలే తమ విజయానికి శ్రీరామరక్షగా భావిస్తూ ఎన్నికల బరిలో ముమ్మరంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. నాయకులు ఇతర పార్టీకి వెళ్ళినా ప్రజల ఆదరణే తనకు విజయసోఫానమని ఆయన గట్టిగా విశ్వసిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట,మర్రిపాడు,చేజర్ల,సంగం,అనంతసాగరం మండలాల్లో ఆయన నిరంతరం ముమ్మరంగా పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ కరపత్రాలు అందజేస్తూ తమను ఆశీర్వదించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. మాజీ జెడ్పి చైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి విక్రమ్‌రెడ్డి విజయం కోసం గట్టిగా కృషిచేస్తున్నారు. కాగా వైసిపి నుండి అధికంగా టిడిపివైపు వలసలు వెళ్ళగా అనంతసాగరం మండలంకు చెందిన సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మెన్ రాపూరు సుందరరామిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డి, ఏఎస్‌పేట మాజీ సర్పంచ్ సంధాని తదితరులు మాత్రం టిడిపిను వీడి వైసిపిలో చేరారు. మొత్తంమీద ఎన్నికలు సమీపించేకొద్దీ జనాదరణ మెండుగా పొందాలన్న లక్ష్యంగా విక్రమ్‌రెడ్డి కృషిచేస్తున్నారు.

### బిజెపినేతల ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోసం ఆత్మకూరులో బిజెపి నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి తరపున ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల విజయం కోసం వారు వాడవాడలా పర్యటించి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికెళ్ళి కరపత్రాలను ప్రజలకు అందించి అబివాదంచేస్తూ ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల సైకిల్‌గుర్తుపై అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరుతున్నారు. ఆత్మకూరులో గతంలో ఆనం రామనారాయణరెడ్డి చేసిన అనూహ్య అభివృద్ధిని అందరూ గమనించాలని, ఈదపా ఆనం, వేమిరెడ్డిలను గెలిపిస్తే మరింతగా అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు వివరించి ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆళ్ళ మధుసూధనరావు, నాగదాసరి విజయకుమార్, ఉదయగిరి ప్రతాప్ పాల్గొన్నారు.

### నేతలకు తెలుగు యువత ఘన స్వాగతం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలో బుధవారం టిడిపి నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్కరాజు పల్లి లో నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు, శంకర్ నగరం గ్రామంలో తెలుగు యువత నాయకుడు కొమ్మి ప్రదీప్ చౌదరి నేతలకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఉన్నది కేవలం కొన్ని రోజులేనని మరింత ఉత్సాహంగా గెలుపు కోసం కృషి చేయాలని వేమిరెడ్డి, ఆనం లు యువ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కొప్పోలు కార్తీక్, మోదేపల్లి రాజేష్, చిరుమామిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## కాటేపల్లి వైసిపి సర్పంచ్ తన అనుచరులతో టీడీపీలో చేరిక





**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం కాటేపల్లి వైసిపి సర్పంచ్ ముప్పూరు విజయలక్ష్మి తన అనుచరులతో కలిసి బుధవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్, మెట్టుకూరు చిరంజీవి రెడ్డి గురజాల వెంకటరమణయ్య ల ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ ఆరు పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు సర్పంచ్ తెలిపారు పార్టీలో చేరిన వారు సర్పంచ్ సోదరుడు గువ్వల వెంకటరామయ్య ఆనాటి వీర శివాజీ గువ్వల మధు గువ్వల బ్రహ్మయ్య బైరబోయిన లక్ష్మయ్య పల్లా చినమాల కొండయ్య పల్లా మల్లికార్జున పల్లా మాలకొండయ్య పల్లా వెంకట మాల కొండయ్య షేక్ షబ్బీర్ వల్లే బోయిన రాంబాబు కుండా నాగార్జున వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా సునీల్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ విజయాన్ని పొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కనుక అందరము కలిసి సమిష్టిగా కృషిచేసి పార్టీ బలోపేతం చేయాలన్నారు అందుకు పార్టీలో చేరిన మేమంతా కలిసి సాయి శక్తుల కృషిచేసి పార్టీ విజయానికి నిరంతరం పనిచేస్తామని వారు తెలిపారు అందరి లక్ష్యం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడమే అని తెలిపారు అదే విధంగా ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని తప్పక గెలిపించుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మూలి కొండారెడ్డి తదితరులు ఉన్నారు

## జలకలను సంతరించుకున్న గ్రామ కొలను



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు లో ఏర్పాటుచేసిన గ్రామ కొలను మంగళవారం రాత్రి కురుస్తున్న భారీ వర్షానికి పూర్తిస్థాయిలో నీటితో నిండి జలకళను సంతరించుకుంది వింజమూరులో కోటి ఏడు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన గ్రామ కొలను పూర్తిగా నిండిపోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వ ఆయాయంలో ఏర్పాటు చేసిన గ్రామ కొలను వల్ల నేడు సంపూర్ణంగా నిండి భూగర్భ జలం పెంపొందించేందుకు అవకాశం గా మారింది అంతేకాకుండా పశువులకు జీవాలకు త్రాగునీటి సమస్య లేకుండా ఉంది ఈ సందర్భంగా ప్రజలు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వ్యవసాయ పొలాలను దున్నకాలు చేసేందుకు వీలుగా ఉంటుందని ఈ వర్షం ఎంతో మేలు చేసిందన్నారు అదేవిధంగా ఇప్పటివరకు ఎండ వేడిమితో అల్లాడిపోయిన ప్రజలు కాసంతో ఉపశమనం పొందినట్లు అయింది మరోసారి తిరిగి ఇలాంటి వర్షం కురిసినట్లయితే ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే సాగులో ఉన్న సెనగ పండ్ల తోటలకు నీరు కట్టే అవసరం లేకుండా పోయిందని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ కే సాధ్యం





### -సోము. అనిల్ కుమార్ రెడ్డి.

**దుత్తలూరు(మేజర్ న్యూస్).** ప్రజాస్వామ్య పరిరక్షణ ఒక్క కాంగ్రెస్ కే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని కొత్తపేట నరవాడ తెడ్డుపాడు వెంగన పాలెం వడ్డే పాలెం నాయుడు పల్లి తదితర గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలకు కులాలకు వెనుకబడిన వర్గాలకు మేలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మత విద్వేష పార్టీ అయినటువంటి భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధ్వంసం అంతా కళ్ళారా చూస్తున్నారని అలాంటి మతోన్మాద పార్టీని తిప్పి కొట్టాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ భారతదేశం అందరిదని భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి మణిహారం లాంటిదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ప్రతి రంగంలో సమాన హక్కులు ఉన్నాయని ఉంటాయని అలాంటి హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో,ఎత్తుగడలో బిజెపి పార్టీ ఉందని ఇది ముస్లిం మైనార్టీ సోదరులే కాక యావత్ భారతదేశం అంతా గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే సిఏఏ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మన యువ నేత భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ మణిపూర్ దగ్గర నుంచి భారత్ జూడో యాత్ర ప్రారంభిస్తే ప్రజలు ఎంతో మంది స్వచ్ఛందంగా తరలివచ్చి ఎన్నో సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలంటే బిజెపి అధికారాన్ని గద్దె నుంచి దించాలని రాజ్యాంగబద్ధంగా ఉండే పరిపాలన సాగించాలని ప్రజాస్వామ్యం అమలు జరగాలని అందుకే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర పేరుతో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు ఈ జిల్లాకు సుపరిచితుడనని ఈ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న క్రమంలో ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని కొన్ని లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుమని . భారతదేశం ఏ ఒక్కరి సొత్తు కాదని కుట్రపూరితమైన చట్టాలు చేస్తూ మత ప్రాతిపదికన ప్రజలను విడదీసి విద్వేషాలు రెచ్చగొట్టి భారతదేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే పన్నాగంలో బిజెపి పార్టీ ఉందని ఎప్పుడో తాతలు తండ్రుల కాలం నుంచి ఇక్కడ నివసిస్తున్న భారత ముస్లింలు ఇప్పుడు పౌరసత్వం నిరూపించుకోవలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం సి ఏ ఏ చట్టాన్ని రద్దు చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని తమ ఆత్మ గౌరవం నిలబెట్టుకునే దానికోసం మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో ఏమీ ఆలోచించకుండా హస్తం గుర్తుపై ఓటు వేసి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని ఈ దేశంలో ఎన్నో సంస్కరణలు, ఎన్నో అభివృద్ధి పనులు మరెన్నో ప్రాజెక్టులు నిర్మించి ప్రపంచ దేశాల సరసన భారతదేశ నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ పార్టీ అనేది పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నామని స్వర్గీయ ఇందిరాగాంధీ మనవడు, స్వర్గీయ రాజీవ్ గాంధీ కుమారుడు అయినటువంటి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జగదీష్, కృష్ణయ్య, వెంకటేశ్వరరెడ్డి,మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి-ఖలీల్ అహ్మద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్ :**నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ న్యూకాలనీ, అలాగే 47వ డివిజన్ గుప్తా పార్కు సెంటర్, కంసాలి వీధి, ములుమూడి బస్టాండ్ సెంటర్, చిన్నబజారు మెయిన్ రోడ్డు, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపిని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, పొట్లూరి రామకృష్ణ ఆచారి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీడిపి ఎన్నికల మ్యానిఫెస్టోకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



### -మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి

**జలదంకి, మే 8 మేజర్ న్యూస్ :-** టిడిపి మేనిఫెస్టో కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి నియోజక వర్గ టిడిపి, జన సేన, బిజేపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఉదయగిరి లోకల్ అని మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాన్ లోకల్ అని వంటేరు తెలిపారు. బ్రాహ్మణక్రాకలో కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల సురేష్ కు ఉదయగిరి నియోజక వర్గంలో ఓటు హక్కు ఉందని తెలిపారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఓటు హక్కు ఆత్మకూరు నియోజక వర్గం లేదా బెంగళూర్ లో ఉందని తెలిపారు. కాకర్ల సురేష్ వ్యాపార రీత్యా విదేశాలలో ఉన్న జన్మ భూమి పై మమకారంతో సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. నిస్వార్థ పరుడు, సేవాభావం కలిగిన ఉదయగిరి టీడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచి సేవా భావం అన్న వ్యక్తి అన్ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ ఇంటింటా తిరిగి మహిళలకు బొట్టు పెట్టీ నా భర్త కాకర్ల సురేష్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వి జయచంద్ర రెడ్డి, ఇండ్ల సుధాకర్, దేవరపల్లి కృష్ణారెడ్డి, జీలమూడి వేణుగోపాల్ రెడ్డి, జీ వినయ్ కుమార్ రెడ్డి, మేకల.శ్రీనాథ్ రెడ్డి, వి నందగోపాల్ రెడ్డి, కన్నుల మనోహర్, మానికల వెంకటేశ్వర్లు, మహేష్,శ్రీనివాసులు రెడ్డి, వి వెంకటేశ్వర రెడ్డి, వి.పాండురంగ రెడ్డి, వి.శ్రీనివాసులు రెడ్డి, డి.మణికంఠ, డి.శ్రీనివాసులు రెడ్డి, ఏం.మధుసూదన్ రెడ్డి, సాయి, వి.రామోహన్, కాకర్ల కృష్ణారెడ్డి, ఇండ్ల ప్రసాద్ మండల టీడిపి జనసేన,బిజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టైలరింగ్,బ్యూటిషన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళల తో కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు.



**వింజమూరు, మేజర్ న్యూస్** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గం లో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలంటే ఉదయగిరి టీడిపి,బిజేపి,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలవాలని కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు కోరారు. వింజమూరు లో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులను కలసి మద్దతు తెలిపారు. రాబోవు ఎన్నికలలో కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుటకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. నిస్వార్ధ పరుడు,ప్రజా సేవకుడు అయ్యిన కాకర్ల సురేష్ కు మద్దతు ఇస్తే నియోజక వర్గం లో యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ,తనయ ధాత్రి,మాతృమూర్తి కాకర్ల మస్తానమ్మ,మరదలు కాకర్ల సురేఖ,తనయ అస్మిత,కుటుంబ సభ్యులు ముప్పరాజు పద్మజ,పొన్నం ఝాన్సి,రావిపాటి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ కూతురు త్రిపుర రాణి ఇంటింటి ఎన్నికల ప్రచారం.



**బోగోలు మేజర్ న్యూస్:**–కావలి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పసుపులేటి సుధాకర్ కుతూరు త్రిపుర రాణి బోగోలు మండలం లోని విశ్వనాథరావుపేట పంచాయతీలో ఇంటింటికి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మా నాన్న పసుపులేటి సుధాకర్ నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సహాయ సహకారాలు అందించారు. కరోనా వంటి క్లిష్ట సమయాలలో నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారు.మరిన్ని సేవలు ప్రజలకు అందించాలంటే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్ గారి ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసేందుకు నాన్న కు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, విజయ్,భాష, నాగరాజు, గోపి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

## ఆదరణ కేంద్రంలో సన్నిధి టీవీ ఎండీ గంగపట్ల దిలీప్ కుమార్.



**బోగోలు మేజర్ న్యూస్:**–పేదలకు చేసే సేవలు భగవంతుని సన్నిధికి చేరుకుంటాయి.పేదలు, అభాగ్యులకు చేసే సేవలు భగవంతుని సన్నిధికి చేరుకుంటాయని సన్నిధి టీవీ ఎండీ గంగపట్ల దిలీప్ కుమార్ అన్నారు. బోగోలు మండలం ముంగమూరు జాతీయ రహదారి పక్కన ఉన్న భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలోని పేద, దివ్యాగ, అనాధలకు సన్నిధి టీవీ ఎండీ గంగపట్ల దిలీప్ కుమార్ బుధవారం పండ్లు, మిఠాయిలను వితరణగా అందచేశారు.ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు కట్టిపల్లి భవానీ మాట్లాడుతూ దైవ సేవతో పాటు సామాజిక సేవలు చేస్తున్న సన్నిధి యాజమాన్యాని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వడ్డే మధుసూదనరావు, ప్రేమ్ నాథ్, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి నాయకులు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు టిడిపి పార్టీలో చేరారు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో గుంపర్లపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు వనిపెంట అబ్బిరెడ్డి ఓం సిద్దా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెంచు రెడ్డి నాగి రెడ్డి చంద్రారెడ్డి వీరితోపాటు మరో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ మేరకు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంరామనారాయణరెడ్డి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి టీడీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండలనాయకులు నంది వివేకానందారెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు

# ఆనేమడుగు, మొండిదిన్నేపాలెం గ్రామాలలో విస్తృత ప్రచారం.

**ప్రచార కార్యక్రమంలో కావ్యా తో పాటు పాల్గొన్న హీరో నారా రోహిత్ మరియు మాజీ ఎమ్మెల్యే వంటేరు.**
**గజమాలతో స్వాగతం పలికిన గ్రామస్తులు.**



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం అనేమడుగు, మొండిదిన్నెపాలెం బుధవారం సినీ హీరో నారా రోహిత్ ఎన్నికల ప్రచారాన్ని కావ్య కృష్ణారెడ్డి తో పాటు మరియు మాజీ ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతంపలికారు భారీగా రోడ్లపైకి ప్రజలు బారులు తీరారు. పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికి అనంతరం గ్రామంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కరిస్తామని ప్రచారానికి వచ్చిన నాయకులు హామీ ఇచ్చారు. పోర్టు వలన కలుగుతున్న ఇబ్బందులు పొలాల సమస్యను పరిష్కరిస్తామని మని ఆయన తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి ఉంటుందని నారా రోహిత్ తెలిపారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి చేయగల సమర్ధుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తను ఎంతో కష్టించి, శ్రమఓర్చగల చంద్రబాబు నాయుడుకే సాధ్యమనివారు తెలిపారు. మరొకసారి జగన్ నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు కావలి కాలకేయుడు కావలి కమలహాసన్ ను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే వందేరు వేణుగోపాల్ రెడ్డి పిలుపునివ్వడం జరిగింది మీకు ఎల్లప్పుడూ ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని సమస్యలను పరిష్కరించే దిశగా కావలి పట్టణ మరియు గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని ఒక్కసారి నన్ను ఆశీర్వదించమని ఆయన కావ్య కృష్ణారెడ్డి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో నాయుడు రాంప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# కావలిలో ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

**కావలి మేజర్ న్యూస్:**ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా బుధవారం మానవత్వం సజీవంగా ఉంచాలి అనేది ఈ సంవత్సరం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ నినాదమని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు . స్థానిక రెడ్ క్రాస్ భవనంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ సభ్యులు, సిబ్బంది రెడ్ క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ హెన్రి దునాంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, నిస్సహాయ స్థితిలో ఉన్న సాటి మనిషిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అదే మానవత్వాన్ని సజీవంగా ఉంచడం అన్నారు. రెడ్ క్రాస్ ప్రపంచవ్యాప్తంగా రక్తకేంద్రాలు, ఆసుపత్రులు, విపత్తు సంసిద్ధతా బృందాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థి దశలోనే ఆరోగ్యం, సేవ, అంతర్జాతీయ స్నేహం వంటి మానవతా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడానికి జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ విభాగాలను విద్యాసంస్థలలో ఏర్పాటు చేస్తోందని వివరించారు.




**ఆర్టీసీ బస్టాండ్ లో మజ్జిగ పంపిణి**

అనంతరం ఆర్టీసీ బస్టాండ్ లో రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న మంచినీటి చలివేంద్రంలో, సోము శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ పంపిణి చేసారు.ఈ కార్యక్రమాలలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, కె హరినారపరెడ్డి, బి యస్ ప్రసాద్, డి పద్మావతి, వి మధుసూదన్ రెడ్డి, యం వేణుగోపాలరావు, ప్రముఖ సంఘసేవకులు సోము శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 126 సీట్లు గెలుస్తున్నాం... బాబే మరలా సీఎం
## ప్రజాసేవే మా ఇద్దరి సంకల్పం-ఆనం రామనారాయణ రెడ్డి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** మరో కొద్ది రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో కూటమి 126 సీట్లు గెలుపొందుతుందని మరలా నారా చంద్రబాబు నాయుడు సీఎం అవుతున్నాడని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆనం, వేమిరెడ్డిలు ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆనం మాట్లాడుతూ టిడిపి పార్టీ గెలుస్తుందా లేదా అన్న అపోహలు వద్దని 126 స్థానాల్లో గెలుపు ఇప్పటికే ఖాయం అయిందని ఆయన జోష్యం తెలిపారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మండల పార్టీ ఇంచార్జ్ మునగపాటి సునీత, మెట్టుకూరు కృష్ణారెడ్డి, మన్యం రవీంద్రారెడ్డి, రాపూరు జనార్దన్ రెడ్డి, చల్ల నర్సారెడ్డి, బిజెపి నాయకులు మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొన్ని తిరుపతి నాయుడు, కమ్మ ప్రభాకర్ నాయుడు,కొమ్మి ప్రదీప్ చౌదరి, ఆత్మకూరు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, మండల జనసేన అధ్యక్షుడు ఉదయగిరి రవి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన సంపత్ నగర్ వాసులు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్**ఏ ఎస్ పేట మండలం చౌట భీమవరం గ్రామపంచాయతీ సంపత్ నగర్ కాలనీవాసులు పది కుటుంబాలు టిడిపిని వదిలి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కండువాలను కప్పి పార్టీలకు సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు

## చేజర్ల అరుంధతి వాడ చేజర్ల కండ్రికలలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న మండల కన్వీనర్ తుమాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన చేజర్ల అరుంధతి వాడ మరియు చేజర్ల కండ్రిక గ్రామంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తుమాటి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చేజర్ల మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బషీర్, గడ్డం మాలకొండ రెడ్డి, 12వ వార్డు సభ్యులు పలుకూరు పెంచల స్వామి, వంగవరుగు దామోదర్ రెడ్డి, బొగ్గల రామిరెడ్డి, బొగ్గల పెంచల నరసారెడ్డి, వెన్నపూస రమేష్ రెడ్డి, వంగవరుగు శివప్రసాద్ రెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య యాదవ్ వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ నాయకులు ఆత్మకూరు వీరాస్వామి ఆత్మకూరు పోలయ్య ఆత్మకూరు అన్వర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆత్మకూరు గణేష్ మందాఆదామ్ వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకులు గువ్వల బాలయ్య, కృష్ణ చైతన్య, రమణయ్య, గట్టుపల్లి చెన్న కృష్ణయ్య, జువ్వలగుంట చెన్నకేశవులు, ఏలూరు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, ఆత్మకూరు నవీన్, ఆత్మకూరు భాస్కర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులైన ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం మండలంలోని చిన్నబ్బిపురం గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలు నిర్వహించారు టిడిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి కరపత్రాలను అందజేశారు సూపర్ సిక్స్ పథకాలను అందజేశారు ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చుకోవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండాలన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చెంచుల రెడ్డి జనరల్ సెక్రెటరీ పెంట్యాల వెంకటేశ్వర్లు నాయుడు గ్రామ నాయకుడు పందిటి బాబు తదితరులు పాల్గొన్నారు

## బడబాగ్ని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరిక



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని గంగుల వారి చెరువు పల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ పార్టీలోకి చేరారు వారికి మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువులు కప్పి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి జగనని జగన్కు వెనుకబడిన వర్గాలు అండగా నిలవాలని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు కార్యక్రమంలో తప్ప వెంకటేశ్వర్లు బడబాగ్ని రామరాజు నీరు కట్టు వెంగయ్య అడవి వెంగయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# సర్వేపల్లి నియోజకవర్గం

## జగన్ పాలన లో మత్స్యకారులు అభివృద్ధి, సంక్షేమం-సర్పంచ్ భక్తాని కనకయ్య.



**ముత్తుకూరు మే 8( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మత్స్యకారులు అభివృద్ధి, సంక్షేమం దిశగా ఉన్నారని నేలటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. బుధవారం నేలటూరు పాలెం లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. స్థానిక పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ నాయకులు సీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి , ఈపూరు కోటారెడ్డి, ఈపూరు గిరిధర్ రెడ్డి, స్థానిక పార్టీ కార్యకర్తలు మౌలాలి, రామకృష్ణ ,మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి సర్పంచ్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈవీఎం లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు ఏ విధంగా వేయాలి అనే విషయాన్ని ఓటర్లకు స్పష్టంగా తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణిగోవర్ధన్ రెడ్డి , ఎంపీ గురుమూర్తి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ కోరారు. ఈ ప్రచారానికి విశేషంగా స్పందన లభించింది. ఐదు సంవత్సరాల కాకాణి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి నివేదికను కరపత్రం రూపంలో తెలియజేశారు. ఈ ప్రచారాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. సంక్షేమ పథకాలు తమ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిపాలెం లో ప్రచారం నిర్వహించిన వైసిపి నాయకులు



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని హరిజనవాడ, అరుంధతివాడలలో వైసీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం సొసైటీ బ్యాంక్ మెంబర్ తిరువళ్ళూరు ఈశ్వరయ్య మాట్లాడుతూ పాపిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో సిసి రోడ్లు,డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగాగెలవడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తిరువళ్ళూరు వెంకటేశ్వర్లు, దద్దోలు వెంకట కృష్ణయ్య,నెట్రంబాక వెంకటరమణయ్య,దద్దోలు రాధయ్య,కోసూరు శీనయ్య, ఇనమడుగు ధర్మయ్య,బండ్ల మోహన్,బత్తల దేవయ్య,కరకంబాక మురళి,వంగిపూడి రమణయ్య,కాకుమూడి చిన్న,విరుఊరు జనార్ధన్, కావలి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ఇసుక, వైట్ క్వార్ట్జ్, భూ అక్రమాలపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయిస్తా : సోమిరెడ్డి..

**పొదలకురు మేజర్ న్యూస్..** మండలంలో ఒక్కో మైన్ లో మంత్రి కాకాణి, అనుచరులు వందల కోట్లు దోచుకుంటే మైనింగ్ అధికారులు వైసీపీ నేతలకు షోకాజ్ నోటీసులు మాత్రమే జారీ చేశారని ఏ ఒక్కరిని అరెస్టు చేయలేదని మాజీ మంత్రి సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. మండలంలోని మరుపూరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దారి పొడవునా కర్పూర హారతులు, గజమాలలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రెవెన్యూ, ఫారెస్టు భూముల్లో మైనింగ్ చేసిన మోపూరు శ్రీనివాసులురెడ్డి, కొత్తలూరు కోటేశ్వరరావు.తిప్పిరి శెట్టి రత్నం,ఎనమల శ్రీనివాసులు రెడ్డి, వద్దినేని కొండయ్య, కుంకు అన్నపూర్ణలకు ఫెనాల్టీ విధిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని, వీరిని ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు. అసలు సూత్రధారి మంత్రి కాకాణి అన్నారు.ఈ



కార్యక్రమంలో టీడీపీ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కలిచేటి శ్రీనివాసులురెడ్డి, బత్తల శేషారెడ్డి, హరేంద్రరెడ్డి, అమరేంద్ర, తలచీరు మస్తాన్బాబు, ఆదాల సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు ఈవీఎంతో ఓటర్లకు అవగాహన



**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలోనే యాదవ వీధి ,శ్రీనివాసపురం వీధులలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచారు. అనంతరం ఈవీఎం మిషన్ పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డి కి ఓటు వేయాలంటే ఈవీఎం వరస సంఖ్యలో ఒకటో నంబర్ పై నొక్కాలని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలో కాకాని గోవర్ధన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ ఓటర్లకు ఈవీఎంలో ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ జయమూర్తి రెడ్డి, అట్ల ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, లక్కాకుల ఆనంద్, రామిరెడ్డి, పముజుల శంకరయ్య, వరదారెడ్డి, వెంకు రెడ్డి, తోటా పెంచలయ్య,కోడూరు మస్తాన్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి మా మామను గెలిపించండి: సోమిరెడ్డి శృతి రెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం వరిగొండ మేజర్ పంచాయతీలో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలుసోమిరెడ్డి శృతి రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా సర్వేపల్లి నియోజకవర్గాన్నే నమ్ముకున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఈసారైనా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరారు. అధికారంతో సంబంధం లేకుండా సర్వేపల్లిని అభివృద్ధి పథంలో నడిపించిన సోమిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు శ్రీనివాసులురెడ్డి( చిన్న బాబిరెడ్డి), బిజెపి నాయకులు కామిరెడ్డి వెంకురెడ్డి, జనసేన నాయకులు సందీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 9 ఎకరాల మామిడి తోట దగ్నం..



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోని వరదాపురం గ్రామంలో హసన్ నా చెందిన తొమ్మిది ఎకరాల మామిడి తోటను గుర్తుతెలియని వ్యక్తులు దగ్నం చేశారు చేశారని రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు దీని విలువ 25 లక్షలు వరకు ఉంటుందని. 300 చెట్లు మామిడి కాపు అందిస్తుందని దగ్నంతో పూర్తిగా నష్టపోయినట్టుగా రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో టిడిపి యువత.... దేగపూడి సెంటర్ లో ఈవీఎంతో ఓటర్లకు అవగాహన



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలో దేగపూడి గ్రామంలో టిడిపి యువత , నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ టీడీపీ కరపత్రాలను పంచారు. అనంతరం ఈవీఎం మిషన్ పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి బలపరిచిన అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఓటు వేయాలంటే ఈవీఎం వరస సంఖ్యలో రెండో నంబర్ పై నొక్కాలని తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అవినీతికి చోటు లేకుండా అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. మాజీ మంత్రి సోమిరెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ ఓటర్లకు ఈవీఎంలో ఓటు ఎలా వేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గంటా. మల్లికార్జున్ యాదవ్, నోటి. శ్రీనివాసులు రెడ్డి, వేగూరు.నరసింహులు, సోంపల్లి. రాఘవేంద్ర, కొమ్మి. జనార్ధన్, దసినేని . శ్రీను, మదల.కమలాకర్, పొంగులూరు. బాలకృష్ణ, బొట్రగుంట. వెంకటేష్, వంశీకృష్ణ,మేకల .జగపతి , గంటా. నవకోటి, నోటి. సమరసింహ రెడ్డి, నోటి. నరసింహ టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం..!

**-కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మహిళలకు పెద్దపీట.**

**-కొప్పుల రాజుని గెలిపించండి.**

**-నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సంజయ్**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** రాజ్యాంగం ప్రసాదించిన వజ్రాయుధం ఓటు హక్కు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. సంజయ్ తెలియజేశారు. బుధవారం కొత్తూరులో జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజుకు తమ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేస్తుందని, కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న ఎస్టీ మహిళలు, పేద బడుగు మహిళలు అభ్యున్నతే కాంగ్రెస్ అజెండా అని, అదేవిధంగా ప్రత్యేక హోదా ఉసిత్తకుండా పదేళ్లు గడిపి రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు వైసిపి, టిడిపి అని ఈ రెండు పార్టీలు బిజెపి తొత్తులని ఆయన అభివర్ణించారు. నెల్లూరు డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు విషయాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోయాజును గెలిపించుకోవాలని ఏఐసీసీ మీడియా ఇంచార్జ్ సయ్యద్ రఫీ ఈ సందర్భంగా కొత్తూరు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అజావుద్దీన్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో తగిన చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు, సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు గ్రామంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ భద్రపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఇంటర్నెట్ సౌకర్యం , ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కౌంటింగ్ ఇబ్బంది లేకుండా బ్యారికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లవద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, రెవెన్యూ డివిజన్ అధికారి మలోల, సిటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, రూరల్ తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకే ప్రచారానికి అనుమతి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు, ,(మేజర్ న్యూస్)ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకే ఎన్నికల ప్రచారానికి అనుమతి వుంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందు భారత ఎన్నికల సంఘం పేర్కొన్న అన్ని నిబంధనలను రాజకీయపార్టీల అభ్యర్థులు తప్పకుండా పాటించాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రచారానికి అనుమతి వుంటుందని, ఆ తరువాత ఎటువంటి మైకులు, జనం లేకుండా కేవలం నలుగురితో మాత్రమే ఇంటింటికి వెళ్లి సైలెంట్‌గా ప్రచారం చేసుకోవాలన్నారు. బయటి నియోజకవర్గాల నుంచి వచ్చిన వారు జిల్లాను విడిచివెళ్లాలని, అన్ని కల్యాణ మండపాలు, లాడ్జిల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టామన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ఎటువంటి ప్రకటనలు ఇవ్వకూడదని, పత్రికల్లో మాత్రం ముందస్తుగా అనుమతి పొంది ప్రకటనలు ఇవ్వవచ్చన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో లవన్న, టీడీపీ ప్రతినిథులు రసూల్, హరికృష్ణ, వైసీపీ నుంచి విజయ్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం ను గెలిపించండి..! - పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



నెల్లూరు (మేజర్ న్యూస్) మతతత్వ శక్తులకు మద్దతిస్తున్న వైసిపి, టిడిపి పార్టీలను ఓడించాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం బహిరంగ సభ ఏర్పాటు చేశారు, ఈ సభకి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య శక్తులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఎం నెల్లూరు నగర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ ను అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల రాజును గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విట్టపు బాలసుబ్రమణ్యం, సిపిఎం నాయకులు మోహన్ రావు, కత్తి శ్రీనివాసులు,రెహనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన పెద్దచెరుకూరు

### - వేలాదిమంది మధ్య కలసి భారీ ర్యాలీ చేసిన వేమిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.
### - మే 13 తరువాత ఆదాల, విజయసాయిరెడ్డి నెల్లూరులో ఉండరు
### - చంద్రబాబు ను సీఎం చేసుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు
### ... టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి



నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ 2వ డివిజన్ పెద్దచెరుకూరు జనసంద్రాన్ని తలపించింది. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో వీధులు కిక్కిరిసిపోయి పసుపుమయం అయ్యాయి. మూడు పార్టీల జెండాల రెపరెపలతో స్థానికంగా ఉత్సాహం ఉరకలెత్తింది. వేలాదిమంది ప్రజల మధ్య నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిగారు పాల్గొన్నారు. నేతలకు నాయకులు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచారరథంపై ఎక్కిన నేతలు.... ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు వచ్చి జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. నెల్లూరును ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలే కనిపిస్తున్నాయని, తనపై పోటీ చేసే విజయసాయి రెడ్డి విశాఖలో ఏం చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. విశాఖను లూటీ చేశారని, ఇప్పుడు నెల్లూరు మీద పడ్డారని ఆరోపించారు. ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 365 రోజులు ప్రజల మధ్య ఉండే వ్యక్తి అని, ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం ప్రజల అదృష్టమన్నారు. ఎక్కడ చూసినా కల్తీ మద్యంతో ప్రజలు ఆసుపత్రులపాలవుతున్నారని విమర్శించారు. ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఆర్థిక భారం తగ్గాలన్నా, సుపరిపాలన అందాలన్నా నారా చంద్రబాబు నాయుడుగారిని సీఎం చేసుకోవాలని కోరారు. మంచి మనిషి, ప్రజాసేవకుడు వేమిరెడ్డిని ఎంపీగా, రూరల్ ఎమ్మెల్యేగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు.

# చెప్పుకునేందుకు ఏమీ లేక చేతగాని ఆరోపణలు

### ... ఏడాది కాలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి
### - అవకాశం ఇవ్వండి 1500 కోట్లతో నెల్లూరు రూరల్ అభివృద్ధి చేసి చూపిస్తా
### - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా తొమ్మిదేళ్లు పనిచేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో ఫలానా అభివృద్ధి కార్యక్రమాన్ని చేశానని చెప్పుకునే దానికి ఏమీ లేక...? నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 36వ డివిజన్ కార్పొరేటర్ పిండి శాంతి శ్రీ, స్థానిక సీనియర్ నేత పిండి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధికి, తాను ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్న ఏడాదిలో జరిగిన అభివృద్ధికి తేడాను కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి రూరల్ ను రూ.1500 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి 36వ డివిజన్ వైఎస్ఆర్సిపి శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మే 13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జూనియర్ సెలక్షన్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లంకా రామ శివారెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు 36వ డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు వెళ్లే వారి కోసం 255 బస్సులు

నెల్లూరు, (మేజర్ న్యూస్)సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులు యలుదేరతాయని, అదేవిధంగా 13వ తేదీ రాత్రి 10.30, 11.30, 12.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతాయని చెప్పారు.

**ANNEXURE 27**
**(CHAPTER 3, PARA 3.5)**
**FORMATS C-1 TO C-5**

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**FORMAT C-1**

**(for Candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases**

**(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP(civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of Candidate : **NARAPAREDDY KIRAN KUMAR REDDY**
Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **GENERAL ELECTION - 2024**
*Name of Constituency : **KOVUR- 116 AC**

I, **NARAPAREDDY KIRAN KUMAR REDDY** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Jr. CIVIL JUDGE, GUDUR | Cr. 05/23 | Refered as False | IPC 447, 427, 506, 509, 120(b) r/w 34 IPC 156(3) |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & Date(s) of order (s) | Description of offence (S) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | | |

*In the case of election to Council of States of election to legislative Council by MLAs, mention the election concerned in place of the name of Constituency.

Sd/- **NARAPAREDDY KIRAN KUMAR REDDY**
**KOVUR- 116 AC, INDIAN NATIONAL CONGRESS**